ప్రజల మాట ప్రగతి బాట

# భద్రాచలం
నియోజకవర్గం

# బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయవాదుల పక్షపాతి

## రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు, వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 22: బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయవాదుల పక్షపాతి అని, న్యాయవాదుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో బుధవారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులకు రూ.2 లక్షల హెల్త్ స్కీం తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే హెల్త్ స్కీంను రూ.5 లక్షలకు పెంచుతామని, న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు, దురదృష్టవశాత్తు న్యాయవాది మరణిస్తే ప్రభుత్వం నుంచి రూ.4 లక్షల పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఏపీపీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. న్యాయవాదులు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## Format C-1

*(for Candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **VENKATARAO TELLAM, H.No:-13-4-149/10, INDUSTRIAL AREA, BHADRACHALAM VILLAGE & MANDAL, BHADRADRI, KOTHAGUDEM DISTRICT - 507111.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI,**
(Independent candidates should write "Independent" here)

Name of Election:**GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY - 2023**

Name of Constituency : **119 - BHADRACHALAM**

I, **VENKATARAO TELLAM** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A)Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | (Case No.yet to be assigned) Metropolitan sessions judge (Special court for MLA,MP Election Offenses) Nampally, Hyderabad | FIR No.261 / 2018 P.S. Bhadrachalam | -PENDING- | 126 of RP Act 1951 U/s.188 IPC. Allegation of Violation of conducting public meetings during a period of forty- eight hours ending with an hour fixed for conclusion of poll and allegation of Disobedience to order duly promulgated by public servant. |
| 2 | Case No.yet to be assigned Metropolitan sessions judge (Special court for MLA,MP Election Offenses) Nampally,Hyderabad | 314/2018 Police station Bhadrachalam | -PENDING- | U/s.188, 171-E of IPC Allegation of Disobedience to Order duly promulgated by public servant and distributing money to the voters. |

**(B)Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

* In the case of election to council of States or election to Legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/ - **VENKATARAO TELLAM**



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

## తెల్లం వెంకట్రావు గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి

- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 22 : భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఖమ్మం ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, వాజేడు, వెంకటాపురం ఎన్నికల పార్టీ కోకన్వీనర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుడవర్తి నర్సింహమూర్తి, ఎంపీపీ చెరుకూరి సతీశ్, సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, చిడెం రవికుమార్, పిల్లారశెట్టి మురళి, ముడుంబా శ్రీను, జాగర శాంతమూర్తి, వెంకటాపురం ఉపసర్పంచ్ దేవరకొండ ధనలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు గద్దం వివేక్, చింతల శ్రీను, సతీశ్, గణేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా రామయ్య నిత్య కల్యాణం



స్వామివారికి నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, నవంబర్ 22 : భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం సీతారాములకు నిత్య కల్యాణం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా నిత్యకల్యాణం జరిపి, కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

## పాఠశాలలో హాజరుశాతం పరిశీలన



హాజరును పరిశీలిస్తున్న డీఈవో వెంకటేశ్వరచారి

దుమ్ముగూడెం, నవంబర్ 22 : దుమ్ముగూడెంలో ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీశ్‌తో కలిసి బుధవారం సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరుపట్టికను తనిఖీ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుశాతాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఐదుగురు సీఆర్‌పీలు, కాంప్లెక్స్ హెచ్‌ఎం, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.